


అడవి
పూలు
శంకరమంచి
పార్థసారధి

అది అడవికాదు.
మహానగరం.
దేశమాత జడలో పసిడి నాగరంలాటి నగరం.
మృగాలని ప్రదర్శనశాలల్లో బంధించి మృగాల్లాంటి మనుషుల్ని మాత్రం విచ్చల విడిగా తిరగనిచ్చే గొప్పనగరం.
డబ్బున్న జోగులు కేవలం బూడిదమాత్రమే వుందని చెప్పకునే సన్యాసులు గూడా కార్లలో తిరిగే ఏకైక నగరం.
కార్లలో వెళ్ళేటప్పుడు వొళ్ళు అదరకుండా అలవకుండా విశాలమైన మెత్తని రోడ్లు. రాత్రిళ్ళు నిషా కళ్ళకి దృష్టి ఆనేందుకువేపర్ బల్బులు, నక్షత్ర హోటళ్ళు విదేశీమద్యం, స్వదేశీ మగువలు. దొరికే స్థలాలు అక్కడ పుష్కలం.
మత సామరస్యం గురించి ఉపన్యాసాలు. కత్తిపోట్లు, కర్ఫ్యూలు. అక్కడి ప్రజల జీవితాల్లో నిత్యకృత్యాలు. వాళ్ళ జీవితాల్లోభాగాలు.
బతకడానికొచ్చిన జనం. అక్కడ బతకలేక, తిరిగొచ్చిన చోటికి వెళ్ళలేక వడుపు వృత్తిలాంటి పనులుచేస్తూ చచ్చినట్లు బతుకుతుంటారు.
పచ్చటి బతుక్కి, వచ్చుకాగితానికిఅక్కడ విలువలేదు. చీకటి పడితే దుకాణాలముందు, పేవ్‌మెంట్లపైన కక్కిన కోడిమాంసంపై వాలిన ఈగల్లాంటిజనం.
వేలు, లక్షలు దర్శనమిస్తుంటారు.
ఆరోజు ఇంకా చీకటిపడలేదు.
సూర్యుడు పోతుపోతూ వెలుగునింకా మిగిల్చి వెళ్ళాడు. గాలి చల్లబడలేదు. వెచ్చగా వెర్రిగా వీస్తూనే వుంది.
ఒకవ్యక్తి వెలుగుని, వెచ్చనిగూడా లెక్కచెయ్యనట్లు నగరం నడిబొడ్డు ప్రదేశంలోని ఒక ఫుట్‌పాత్‌పైని ఇంటిముందర వసారాలో కూర్చున్న ఆసామిలాగా కూర్చున్నాడు.
ఆసాములు, భూస్వాములు తీరుబడిగా కాలక్షేపానికో, చల్లగాలిని సొంతం చేసుకోటానికో కూర్చుంటారు.
కాని వాడు ఆసామీకాదు. భూస్వామికాదు. కాలక్షేపానిక్కావలసినంత వ్యవధికాని, సొంతాలు చేసుకునే తెలివితేటలుగాని. చేసుకుందామన్నఆలోచన్లుగాని వాడికిలేవు.
వాడిపేరు నాగయ్య.
కాని వాడికావిషయం గుర్తులేదు. మర్చిపోయి చాలాకాలం అయింది.
వాడికిల్లు లేదు. పెళ్లాంలేదు. జీవితంపైన ఆశలేదు. చచ్చిపోదామన్న ధ్యాసగాని, ఎందుకు బతుకుతున్నామన్న ఆలోచనగాని లేవు.
వాడికున్నది, మిగిలింది పదేళ్ళకొడుకు రామిగాడు, రెండు గోనీసంచులు అంతే!

ముందునేను
"మమ్మీ నేను స్నానంచేయటానికి వెళుతున్నాను" అరిచింది కూతురు.
"ఆగవేతల్లీ! ఈరోజు నాకు చాలా పనులున్నాయి. ముందు నన్ను చేసి రానియ్యి...." గాభరాగా అంది ఆతల్లి.
బి.వి.ఎన్.బాబు
(తెనాలి)

పగలంతా ఇద్దరూ నగరానికి చెరోవైపుకి వెళ్లి సాయంత్రందాకా రోడ్లవెంట తిరిగిపనికి రాని చిత్తు కాగితాలని ఏరుకుంటారు. ఎవళ్ళని చెయ్యిచాచి అడుగరు. దీక్ష, లక్ష్యాలతో, జీవన్మరణ స్థితితోవున్నట్లు, చకచకా కంటపడిన ప్రతి కాగితాన్ని సంచిలోకి జార్చేసుకుంటారు.
సంచినిండితే ఆపూటకి-కాదు, ఆరోజుకి కడుపు నిండినట్లు అర్థం. లేనిపక్షంలో శరీరం కాలిబాటపైకి, కాళ్ళు కడుపులోకి, సంచి తల క్రిందకి యాంత్రికంగా చేరిపోతాయ్.
నాగయ్యకి తన జీవితంపైలాగే కొడుకు భవిష్యత్తుపై కూడా ఆశలు లేవు. రామిగాడికి చదువు చెప్పించాలని, గొప్పవాడ్ని చెయ్యాలని వాడెప్పుడూ ఆలోచన్లు చెయ్యలేదు.
జీవితం మొదట్లో, అంటే భార్యబతికున్నప్పుడు, వెంట్రుకలు, తెల్లబోనపుడు, భవిష్యత్తుపైని ఆశకూడా బతికున్నపుడు, రోడ్లపైకి రాకముందు కొన్ని కొన్ని ఆలోచన్లు చేసేడు.
కాని అవి ఫలించలేదు.
అప్పట్నించే ఆలోచించటంమానుకున్నాడు.
పేదవాడి ఆలోచనలు, ఆశలు, ఆశయాలు వీధినబడ్డ చిత్తు కాగితాలకన్నా హీనమైనవి, దీనమైనవని చప్పున గ్రహించాడు.
అందువల్లనే ఆలోచనలకి ఆకలికి స్వస్తి చెప్పాడు.
ఇపుడు వాడి దృష్టిలో బుర్ర పనికిరాని వస్తువు.
సాధ్యమైతే దానిగ్గూడా ఒకప్రక్కనబొర్రి పెట్టి కాగితాలని కుక్కేసుకోవాలనుంటుంది.
నాగయ్య ఆచీకటిపడని సాయంత్రం పరుగులిడుతున్న జనాన్ని కాలాన్ని, కార్లని లెక్కచెయ్యకుండా తాపీగా కూర్చుని ముందున్న గోనిసంచిలోకి చేతులుపెట్టి కడుపునింపే కాగితాలన్నిటిని ఆప్యాయంగా సరిచూసుకుంటున్నాడు.
వాడెంతగా ఆపన్లో మునిగిపోయాడంటే, పక్కనే పడున్న రామిగాడినిగాని, వాడు పెడుతున్న భయంకరమైన మూలుగున్నుగాని, సగం మూసిన వాడి కళ్ళనిగాని గమనించడంలేదు.
రామిగాడు మూలుగుపెడుతూనే తండ్రివైపు తమకంగా చూస్తున్నాడు.
వాడి నోట్లోంచి వొలికిన ద్రవం పచ్చగా, జిగటుగా, నేలపైని పెద్ద చారికలా రాకాసి నాలుకలా కనిపిస్తోంది.
పదేళ్ళ రామిగాడికి ఏవిటోలా వుంది. తల తిరుగుతున్నట్లు నోరు పిడచ కట్టుకుపోతున్నట్లు, కాళ్ళు, చేతులు ఎవరో ఫెళ్ళున విరిచి పట్టుకుపోతున్నట్లు కళ్ళలో పండునిప్పులు పోసినట్లు, కడుపులో చలిమంటలు వేస్తున్నట్లు వాడికర్థమైంది.
తనకేదో అయిపోతోంది. ఎన్నడూలేంది అనుభవంకానిది ఏదో జరిగిపోతోంది. జరగబోతోంది. కాని అదేవిటో, దానిగోత్రనామాలేవిటో మాత్రం అర్థం కావడంలేదు.
రామిగాడు మూలుగుతున్నాడు. బాధవల్ల భయంవల్ల ముందు సన్నగా, మెల్లిగా మొదలై కాస్సేపట్లోనే పెద్దగా, గట్టిగా రొదగా, ఫ్యాక్టరీ కూతలా మారింది.
అప్పటికిగాని నాగయ్య దృష్టి చిత్తు కాగితాలపైనుంచి కొడుకుపైకి మారిందికాదు.



ఒక్కక్షణం నింపాదిగా, నిశితంగా కొడుకుని చూసుకున్నాడు.

అనుభవజ్ఞుడైన ఆతడికి విషయం ఇట్టే అర్థమైంది.

రామిగాడు ఎండదెబ్బ తిన్నాడు.

ఆ రోజు ఉదయం సంచిని చేతికిచ్చి మార్కెట్ వైపు పొమ్మన్నప్పుడే రామిగాడు మొదటిసారిగా మూలిగాడు.

"ఇయ్యాల నేనూ నీతోటే వస్తానయ్యా అనడిగాడు దీనంగా.

ఆమాట విని నాగయ్య కస్సుమన్నాడు.

"ఎదవ నాకొడకా. నా ఎనకాతలేవస్తే నీ కూడెవడు పెడతాడ్రా ఎల్లెల్లు." అంటూ అవలికి గెంటేడు.

రెండు కడుపులు నిండాలంటే రెండు సంచులు నిండాలి. అదే వాడికి తెల్సిన బతుకుశాస్త్రం.

రామిగాడు మరింకేం మాట్లాడేవాడు కాదు.

పంచీని భుజాన వేసుకుని వెళ్లిపోయేడు.

తండ్రికి భయపడి వెళ్ళాడేగానే పదడుగులు వేసి ఆగిపోయాడు. పరిస్థితి ప్రతిరోజూలా లేదు. చకచకా గెంతుకుంటూ, సినిమా పాటల్ని వచ్చీరాని రాగాల్లో బాణీలు మార్చి పాడుకుంటూ తిరగాలనిపించటంలేదు.

అమ్మవొడిలాంటి చల్లని నీడలో విశ్రాంతిగా హాయిగా పడుకోవాలని, సంతృప్తిగా నిద్ర పోవాలని వుంది.

తలతిప్పి చుట్టూ చూసేడు.

విశాలమైన రోడ్లు నిర్మానుష్యంగా వున్నాయి. చల్లటి ప్రదేశం కనిపించింది కాదు. సూర్యుడు రెచ్చిపోతూ 'కొరివి చేత్తో పుచ్చుకొని పైపైకొచ్చేస్తున్నాడు. జనం రోడ్లపైకి రావడమే మానుకున్నారు.

రామిగాడికి కనిపించిందొక చల్లటి స్థానం.

చెత్తకుండీకి, ప్రభుత్వ కార్యాలయపు ప్రహరీకి మధ్యన సన్నటి పీలికిలా చల్లటి చోటు.

## నిండు సున్నా

ఎదుటి వారి ఎదలోతుల్లో చూచి
ఎటువంటి వారో తెలుసుకోవాలని.
ఎన్నో రోజులుగా కృషిచేస్తున్ననేను
నన్ను నేను తెలుసుకోలేని
నిరర్థక జీవిని. నిండుసున్నాని

నెమ్మాని

నిలబడలేక, చరచరా వెళ్ళి అచెత్తకుండీకి ఆనుకూర్చున్నాడు. ప్రాణం హాయిగా వున్నట్లనిపించింది కాస్సేపు.

కాని ఆ సుఖం ఎంతోసేపు నిలవలేదు.

నడినెత్తికొచ్చిన సూర్యున్నిచూసి ఆకాస్త నీడ నీళ్ళు గారిపోయింది. ఎర్రటి ఎండలో రామిగాడు మిగిలిపోయాడు. అక్కడ్నించి కదలాలని ప్రయత్నం చేసేడు. కాని అది వాడివల్ల కాలేదు.

ఎండబాధకి తట్టుకోలేక చేతిలోవున్న గోనె పంచీని వొంటిపైన కప్పుకున్నాడు.

నగరవీధుల్లో ఎండ తీవ్రం పెరిగింది. వెచ్చటిగాలి రివ్వురివ్వున వీస్తోంది. నిప్పుల వర్షం కురిపిస్తోంది.

జరూరు పన్లుంటేతప్ప జనం బయటకు రావడంలేదు.

వేడెక్కిన రోడ్డుపైన గోనెసంచి క్రింద, అంతకన్నా వేడిగా, కాగిపోతూ కాలిపోతున్నాడు రామిగాడు.

నాగయ్య నిజాయతిగా, వీధులన్నీ తిరిగాడు. ఆత్రంగా, ఆశగా కనిపించిన కాగితాలన్నింటిని పోగుచేసేడు.

సాయంత్రం అయింది.

సంచి నిండింది.

రోడ్లపైన సందడి పెరిగింది.

సంచి నిండగానే నాగయ్యకి కడుపు నిండినట్లనిపించింది. వెంటనే రామిగాడు గుర్తుకొచ్చేడు.

ఎంత మృగంలాంటి మనిషికయినా ఏదో తరుణంలో మమత, ఆపేక్ష, అనురాగాలు ముల్లులా మనసులలో గుచ్చుకొని, నరాన్ని కదిలిస్తుంది. ఆముల్లుని పీకేయటం, ఆ నరాన్ని నొక్కేయటం అంత సులభమైన పని కాదు. దీనికి వరవత్తితో సంబంధం లేదు.

చకచకా తాము ప్రతి సాయంత్రం కల్సుకునే స్థలానికొచ్చేడు. రామిగాడు లేడు.

చుట్టుప్రక్కలంతా చూసేడు–లేడు.

ఇంకాసంచినిండ లేదేమో, వస్తాడని సర్ది చెప్పుకుని, నిండు సంచిని వీపుపై నుంచుకుని వెర్రి చూపులు చూస్తూ చాలాసేపు నిల్చున్నాడుకాని వచ్చే జాడగాని, వస్తాడన్న ఆశగాని కన్పించక విచిత్రమైన బాధని చవిచూసేడు.

సరిగ్గా అప్పుడే నేనూనీతోటే వస్తానయ్యా అన్న వాడిమాట వాడిగా గుచ్చుకుంది.

పనికిరాని చిత్తు కాగితం లాంటి వాడి గుండెల్లో ఏదో ప్రకంపన, అలజడి.

జనాన్ని తప్పించుకుని పదడుగులు ముందుకొచ్చి, ఆత్రంగా చుట్టూచూసేడు. కంటికి వాడు కన్పించలేదు గాని, వాడు పెడుతున్న భయంకరపు మూలుగు చెవులను తాకింది. గుండెల్లోకి సూటిగా బర్మాని దింపుతున్నట్టు, కాళ్ళ జెర్రి చెవుల్లో జరజరా పాకుతున్నట్లు నాగయ్య ఆవైపుగా వెళ్ళేడు.

ఎత్తుగా, గుట్టగా....ఎవరో పడుకున్నట్లు పైన గోనీసంచీ.

వాడికి కొడుకెంత గుర్తో, అతడి సంచీ అంతే గుర్తు.

చటుక్కున వెళ్ళి ఆ సంచిని తప్పించి చూసేడు.

రామిగాడు పడుకున్నాడు. సగంచచ్చి.... సగం ఇంకా బతికి.


సగం తెరిచి వుంచిన కళ్ళతోటే తండ్రి వైపుఆశగా చూసేడు. రామిగాడికి పోబోతున్న ప్రాణం నిలబడింది. పోయిన ధైర్యం తిరిగొచ్చింది. కాని ఓపిక వచ్చింది కాదు.

వొంట్లో వున్న ఓపికనంతా ముద్దచేసి, గట్టిగా, బాధగా, ఆర్తిగా పెద్ద మూలుగు రూపకంగా వెళ్ళగక్కేడు.

ఆ మూలుగు విన్న ఎవరికైనా వాడి పరిస్థితి అర్థం కావాలి.

నాగయ్యకర్థమైంది. మనిషిగా, తండ్రిగా జరిగింది–జరుగుతున్నది– జరగబోయేది.

విచిత్రంగా ఇపుడు వాడిలో మునుపటి గాభరా, ఆదుర్దా ఆరాటాల్లేవు.



త్రికాలజ్ఞానిలా నిశ్చింతగా వున్నాడు.

భుజానున్న సంచిని ముందేసుకూర్చు న్నాడు—తనకేం పట్టనట్లు.

కాని రామిగాడికి ఎండదెబ్బ తగిలిందన్న నిజం మురికి నీళ్ళలో చేపపిల్లలా నిరుపయో గమైన వాడి బుర్రలో గిర్రు గిర్రున తిరుగు తోంది.

ఇంకా కొద్ది క్షణాల్లో ఏదైనా జరగొచ్చు. ఒకవేళ చచ్చిపోతాడా?

బతికుంటే బాధ—పోతే బాధేవుంది? అంతా ఆనందమే. తనకీ. వాడికీ కూడాను.

భార్య పోయినపుడు సగం నవ్వేడు-సగం ఏడ్చాడు. నవ్వింది భార్యపోయినందుకు ఏడ్చింది వీడ్ని మిగిల్చినందుకు.

ఇపుడా బాధ గూడా తీరబోతుంది.

ఇహ తనకి దిగులేముంది? తనుపోయే టప్పుడు అయ్యో 'అనుకుని మధన పడటాని కింకెవ్వరూ లేరు. తనొక్కడూ నిశ్చింతగా బతకొచ్చు—అంతకన్నా నిశ్చింతగా చావచ్చు.

ఈ సమాజంపైన. మనుషులపైననాగయ్య కెప్పుడూ గురి. గౌరవం. నమ్మకంఏవీలేవు.

ఈ సూటు బూట్ల వాళ్ళు. అద్దరు, కాషా యాల వాళ్ళు. కార్ల మేడల వాళ్ళు ఎవళ్ళూ ఎవడి గురించి పట్టించుకోరు. ఎవరి పరుగు వారిది. ఎవరి వచ్చు వాళ్ళది. ఆ విషయం అర్థమైంది కనుకనే ఇన్నాళ్ళు రామిగాడి గురించి భయపడ్డాడు. బాధపడ్డాడు.

ఇపుడా భయం. బాధలు పరిసమాప్తం కాబోతున్నాయి.

అందుకే_

రామిగాడు కళ్ళు మూసేస్తుంటే ఆనం దంగా వుంది.

కాళ్ళూ చేతులు ఆడిస్తుంటే ఆహ్లాదంగా వుంది.

ఏదో చెప్పాలని చెప్పలేక విషాలంగా వాడు మూలుగుతుంటే. బాధని మొహంలో నాట్యం చేయిస్తుంటే. మృత్యురాగంలో చరమగీతం పాడుతుంటే_కర్ణపేయంగా. కనుల విందుగా వుంది_

మహానగరపు నడిబొడ్డున వేలమంది జనం జరుగుతున్న వాస్తవాన్ని చూస్తూ తలలు తిప్పే సుకుని మృగాల్లా వెళ్ళిపోతుంటే వాళ్ళవంక అసహ్యంగాను, మృత్యువుతో చివరియుద్ధం చేస్తున్న కొడుకు వంక ఆపేక్షంగాను చూస్తూ నిస్సహాయంగా, నిస్తేజంగా కూర్చు న్నాడు నాగయ్య.

'సరిగ్గా అదే క్షణాన_

అదే నగరాన_ప్రక్క వీధిలో.

వాహనాల రద్దీ తప్పించి కాలికి పనిచెప్పే వాళ్ల తక్కువ. ఆకాశాన్నంటే మేడలేగాని

## ఓ కృష్ణ శాస్త్రి

పూల తావుల సొగసు
పిల్ల ఊపుల విసురు
నీ కవితలో వింటి
ఓ కృష్ణ శాస్త్రి!

సుతి మెత్తనీ మనసు
నీకురుల సొగసు
తావి కవితలె పలుకు
ఓ కృష్ణ శాస్త్రి

నేటి కవితల తీరు
రాకెట్టు జోరు
కవిత చచ్చెను చూడు
ఓ కృష్ణ శాస్త్రి

నీవు లేవను ఊహ
స్ఫురియించి నంతనే
'చెమ్మగిల్లును కళ్ళు'
ఓ కృష్ణ శాస్త్రి!

*(ఫిబ్రవరి 24 కృష్ణ శాస్త్రి వర్ధంతి సందర్భముగా*

*-కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి*

సంసార పక్షపు చిన్నకొంపలుండవ్. ఆవీధికి రెండు వైపులా చెట్లుండటం చేత ఎంతబాధ తక్కువ. ఆ వీధి నిశ్శబ్దంగా అడవిలా వుంటుంది. వచ్చేపోయే కార్లు సింహాల్లాగా గర్జించి నిశ్శబ్దాన్ని చీలుస్తుంటాయ్.

కాని_

ఆరోజు అందుకు భిన్నంగా ఆ వీధిన ఆ సాయంత్రం అతి సందడిగా వుంది. రెండం తస్థుల మేడముందు షామియానా వేసుంది. దాని క్రిందుగా నిండుగా తళతళ లాడుతున్న కుర్చీలు_వాటిల్లో నిగనిగ లాడుతున్న ఆడా మగ—వాళ్ళ యింటిపైన ఖరీదైన బట్టలు. నగలు, బుర్రల్లో సంపదని ఎలా పెంచాలన్న ఆలోచన్లు—

ఆ ఇల్లు లక్ష్మీపతిది.

అతడికి కోట్లులేవుగాని లక్షలున్నాయ్. వాటిని కోట్లకి పెంచాలన్నతలంపు. దానిక్కా వలసిన పలుకుబడి పరపతిలాంటి సరంజామా వుంది. పన్ను పూర్తి కావటానికి ఎవడ్నిపట్టు కోవాలో వాడికెంత. ఎలా పెట్టాలో మొద లైన చిట్కాలు, పెక్కుకులు గొప్పగాతెల్సు

అతడికి డబ్బుసంపాదన తప్పించి ఇంకో వ్యసనం లేదు.

అంచేత అతడికి ఒక్కతే భార్య. ఆభార్యకి ఒక్కడే కొడుకు. ఆ దంపతులకి ఒక్కటే వేడుక. ఆ కొడుకు పుట్టినరోజు అది సంవ త్సరానికోసారి వస్తుంది. అది లక్ష్మీపతికి గిట్టదు. ప్రతిరోజూ వస్తే బాగుండునంటాడు. వస్తే ప్రతిరోజూ మునుపటి రోజుకంటే ఘనంగా జరిపించగలడు. కానీ ఆ అవకాశం లేనందువల్ల సంవత్సరానికొక్కసారి వచ్చే ఆ వేడుకని వచ్చిన వాళ్ళకి సంవత్సరంపాటు గుర్తుండేటట్లుగా జరిపిస్తాడు.

షామియానాల్లో కూర్చున్న వాళ్ళ చేతుల్లోకి పింగాణీ పళ్ళేలు, దాన్లో రంగురంగు డిజైన్ల కాగితం, దానిపైనఖరీదైన స్వీట్సు. ఫ్రూట్స్ వేగించిన బాదంపప్పు....వచ్చి వాలేయి. ఒక్కొక్క పళ్ళెంలోని పదార్థం ఖరీదు వంద దాకా వుండొచ్చు.

లక్ష్మీపతి పదేళ్ళ కొడుకు షామియానాలో కొచ్చేడు. వొంటిపైన ఫుల్‌సూటు, వ్రేళ్ళకి వుంగరాలు మెళ్ళో జిగినీగొలుసు. మొహం లో వెలుగు....దర్పం....డాబు, ముద్దుముద్దు



గామాట్లాడి, అందర్నీ పలకరించి విష్‌చేస్తున్నాడు

లక్ష్మీపతి అతడి వెనకే పడగలావున్నాడు. అతడు పలకరించిన ప్రతి వాళ్ళు వెంట తెచ్చిన ప్రెజెంటేషన్స్ చేతికిస్తున్నారు. ఆ యువరాజు ఒక చేత్తో వాటినందుకొని ఇంకో చేత్తో తండ్రికందిస్తున్నాడు.

అంతలో ఒక వ్యక్తి అతడికి లక్ష్మీపతితో చాలా ముఖ్యమైన పనుంది-యువరాజుని గట్టిగా, ప్రేమగా దగ్గరకు తీసుకుని, బుగ్గలు నిమిరి, కళ్ళు తడిచేసుకుని, ఇంకా చాలనట్లు అరె-వొళ్లు వేడిగా వుందే అన్నాడు కంగారుగా.

లక్ష్మీపతి కొడుకు శరీరాన్ని తాకిచూసేడు. ఇంకా చాలామంది తాకి చూసేరు. అందరూ ఏకాభిప్రాయానికి కొచ్చేరు-వొళ్ళు వెచ్చగా వుందని ఆ జనంలో చిన్న కలకలం ఆదుర్దా-ఆత్రం.

లక్ష్మీపతి కొడుకుని చేతుల్లోకి తీసుకుని మేడపైకి పరిగెట్టేరు-ఆపైన డాక్టరుకి ఫోన్ చేసేడు.

* * * * *

ఆమర్నాడూ మామూలుగానే తెల్లవారింది. రోజూలాగానే సూర్యుడు నిప్పులు కక్కుతూ వచ్చేడు.

చెత్తా చెదారాన్ని తీసుకెళ్ళే కార్పొరేషన్ వారి లారీవచ్చి ఆ వీధి చెత్తకుండి ముందు ఆగింది. దాంట్లోంచి ఇద్దరు దిగేరు. కాకీ బట్టల్లో వున్నారు ఇద్దరూ. బీడీలుపీలుస్తున్నారు లారీలోంచివస్తున్న దుర్గంధం వాళ్ళకేమాత్రం ఇబ్బంది పెడుతున్నట్లుగాలేదు-తాపీగావున్నారు. నిలదీసి అడిగితే ప్రపంచపు దుర్గంధంకంటే ఇదే నయమని చెప్పేలావున్నాడు.

సుమీ!, నన్ను ఎప్పుడు చదవను, రాయను. బద్ధకం అని తిడ్తావుగా....మా మేడమ్‌కి నాకంటే బద్ధకం ఎక్కువ తెల్సా? అంది చిట్టి.

"ఏం, ఎందుకని?"

అడిగింది తల్లి.

మరి.... నా పేపర్‌లో మార్కులు వెయ్యటానికి బద్ధకంవేసినున్నాపెట్టింది, చెప్పింది చిట్టి.

తేలికా?

భార్యా విధేయుడైన బాబూరావు సైక్రియాస్టుదగ్గర కెళ్లాడు

"ప్రతిరోజు ఒక పేకలలండీ! నేను పదహారువేల మంది అందమైనసుందరీ

వాళ్ళిద్దరు లారీలోంచి దిగుతూనే పని ముట్లతో దిగుతూ, పని ప్రారంభించబోయి ఆగిపోయారు.

పత్తికాయల్లాంటి కళ్ళు విచ్చుకుని, పొట్ట పుబ్బి, శరీరం పచ్చబడి, రామిగాడు ప్రాణాల్లేకుండా పడున్నాడు.

వాడికి కాస్త దూరంలో నాగయ్య నిల్చుమన్నాడు. కొడుకి అంతిమయాత్రని కళ్ళారా చూద్దామని.

కార్పొరేషన్ కూలీలు ముందు ప్రాణాల్లేకుండా పడున్న రామిగాడ్ని ఆపైన ప్రాణం వున్న శవంలాటి నాగయ్యని చూసారు. వాళ్లిద్దరూ మొహాలు చూసుకున్నారు. వాళ్ళకేదో అర్థమైంది.

"ఎవర్రావీడు నీ బిడ్డా?" అనడిగాడు.

అవునంటే వాళ్లేం అంటారో, అడుగుతారో, వాడికి బాగా తెలుసు. ఇవ్వటానికి తనవద్దేంలేదు. ప్రాణాలు తప్ప. కాపీ వాళ్లొప్పుకోరు. పేచీపెడతారు. పోలీసోళ్ళకి చెప్పాలంటారు.

అంచేత కాదన్నట్లుగా తలాడించాడు.

వాళ్ళిద్దరూ ఒక్క-క్షణం ఆలోచించి ఇక తప్పదన్నట్లుగా రామిగాడి అవశేషాన్ని చెరో వైపు పట్టుకుని, అవలీలగా ఎత్తి లారీలోకి గిరాటేసారు. వాడి శరీరం ఆ చెత్త మధ్యన దభీమని పడింది. ఒక్క-సారిగా కుళ్ళుకంపు గుప్పుమంది.

ఆపైన వాళ్ళిద్దరూ కుండీలోని చెత్తని పారల్లాంటి పనిముట్లతో ఎత్తి రామిగాడిపైన పోసేస్తున్నారు.

వాళ్ళాపన్లో ఉండగా నాగయ్య నిల్చున్న చోటునుంచి కదిలి మెల్లగా లారీవద్దకొచ్చాడు. తలని లోనికిపెట్టి చూసాడు-కొడుకు కోసరం జీవంలేని రామిగాడి శరీరం కన్నా వాడిదృష్టి నాకర్షించినవి-ఆ కాగితాలు యువరాజు జన్మదినపు తీపిగుర్తులు-పదులు, వందలు-గుట్టలు గుట్టలుగా కొంతమంది వ్యక్తుల ఇళ్ళల్లో సంపదల్లాగా పడున్నాయ్

నాగయ్య ఇంకేం ఆలోచించకుండా ఆత్రంగా, ఆదుర్దాగా అందుబాటులోవున్న ఆ కాగితాలన్నిటిని అందుకుని చేతిలోవున్న పంచిలోకి కుక్కేసుకుంటున్నాడు.

వాళ్ళిద్దరూ పాపప్రక్షాళనం గావించి ధర్మస్థాపన గావించిన అవతార పురుషుల్లాగా పని పూర్తిచేసి వెనక్కి తిరిగి, నాగయ్యని చూసి విసుక్కుని బలంగా అవలకి గెంటేసారు. ఆపైన లారీ ఎక్కి చెరోవైపున నిల్చున్నారు. లారీ కదలబోతోంది.

సరిగ్గా ఆ క్షణంలో నాగయ్యకి తనరెండో చేతిలో ఉండిపోయిన పంచి గురించి ఆలోచనొచ్చింది అది రామిగాడిది.

ఒకే ఒక క్షణం ఆలోచించాడు ఒక్క కడుపు నింపుకోటానికి ఒక్క-పంచి చాలు. ఆపైన ఇంకా కావాలనుకుంటే అది దురాశ. స్వార్థం అవుతుంది. వీటివల్లనేగదా మనిషి మృగంలాగాను. సమాజం అడవిలాగాను మారింది. డబ్బు పలుకుబడి, అధికారంవున్న వాళ్లంతా అవకాశాలన్నిటిని అవసరానికిమించి ఎగరేసుకుపోతుంటే తనలాంటి వాళ్ళందరూ నిర్భాగ్యపు అడవిపూలల్లాగా అజ్ఞాతంగా అధోగతిపాలవుతున్నారు. నిర్ణయానికొచ్చినట్లు చేతిలోని పంచిని అప్పుడే కదలిన లారీలోకి బలంగా విసిరాడు. అదెళ్లి రామిగాడిపైన నిండుగా, ఆప్యాయంగా, త్రివర్ణపతాకంలా వాలింది.

ఇన్నాళ్ళు కడుపునింపిన గోనిపంచినికప్పుకుని, కుళ్లు, కల్మషం మధ్యన ఊరేగుతూ రామిగాడు ఊరిబయటకి మిగిలిన సగం పంచి నింపుకోటానికి నాగయ్య జనారణ్యంలోకి వెళ్లిపోయాడు. ● ●

